# మృగము యొక్క ముద్ర ఏమిటి?



అమేజింగ్ ఫ్యాక్ట్స్

కరపత్రములు

మిమ్మల్ని ప్రభావితము చేయు వాస్తవ సత్యములు

**ఒక** **అద్భుతమైన సత్యము :** *వేలాది మంది సైనికులతో స్నేహితుడెవరో శత్రువు ఎవరో తెలియక యుద్ధంలో పాల్గొనటాన్ని ఊహించుకోండి. అమెరికన్ సివిల్ వార్ (పౌర అంతర్యుద్ధం) ప్రారంభంలో, యూనియన్ లేదా కాన్ఫెడరేట్ సైన్యాలకు వారి యూనిఫామ్ దుస్తులకు రంగులు లేవు. సైనికులు తరచూ తమ సొంత దళం వైపున్న సైనికులపై కాల్పులు జరుపుతుండడంతో ఇది యుద్ధభూమిలో గందరగోళం మరియు గజిబిజికి దారితీసింది. చివరికి, స్థిరమైన యూనిఫామ్ దుస్తుల రంగులు నియమించబడ్డాయి : యూనియన్ (సమైక్య) సైనికులకు నేవీ బ్లూ మరియు కాన్ఫెడరేట్ (సమాఖ్య) సైనికులకు బూడిద రంగు యూనిఫామ్ దుస్తులు నియమించబడ్డాయి.*

భూచరిత్ర యొక్క అంత్య దినాల్లో ఒక విశ్వవ్యాప్తమైన యుద్ధం గురించి మరియు మీరు ఎటు వైపున ఉన్నారో స్పష్టంగా గుర్తించే ముద్ర గురించి బైబిలు చెప్పుచున్నదని మీకు తెలుసా?

మంచి చెడుల మధ్య జరుగుతున్న ఈ మహా సంఘర్షణ చాలా కాలం క్రితమే ప్రారంభమైంది, లూసిఫర్ అనే శక్తివంతమైన దేవదూత దేవునికి మరియు ఆయన రాజ్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు. "పరలోకములో యుద్ధము జరిగెనని" (**ప్రకటన 12:7**) మరియు లూసిఫర్ "అపవాదియనియు సాతాననియు పేరుగల ఆదిసర్పము" అయ్యాడని బైబిలు చెప్పుచున్నది (**9వ వచనము**).

చివరికి, సాతానుడు "భూమిమీద పడద్రోయబడెను, (అతని) దూతలు (అతనితో) కూడ పడద్రోయబడిరి." అప్పటినుండి, అతడు ప్రతి

మానవున్ని తన మరణకరమైన సంఘర్షణలోకి లాగాడు. ఇప్పుడు, మనము ఈ విశ్వ పోరాటం ముగిసే సమయానికి, మనకు ఒక ఎంపిక చేసుకోవాల్సిన అవసరమున్నదని బైబిలు బోధించుచున్నది : మృగం యొక్క ముద్రను పొందడమా లేదా తిరస్కరించడమా.

అయితే ఈ ముద్ర ఏమిటి? మృగం ఎవరు? మరియు వీటన్నిటితో మనకున్న సంబంధమేమిటి?

**మృగం యొక్క ముద్ర గురించి మనము తెలుసుకోవలసిన ఐదు వాస్తవ సత్యాలు ఇక్కడ ఉన్నాయి!**

## 1 మృగము రాజకీయ–మతాధికార శక్తిని సూచించుచున్నది.

మృగం మరియు అతని ముద్ర ప్రకటన గ్రంథమనే బైబిల్ పుస్తకంలో ముందే చెప్పబడ్డాయి, ఇది మర్మమైన చిహ్నాలు, సాదృశ్యాలు, గుర్తులతో కూడిన దర్శనాల ద్వారా భవిష్యత్తును తెలియజేసే పుస్తకం.

కృతజ్ఞతగా, బైబిల్ ఈ చిహ్నాలను గుర్తులను మనకు అర్థమయ్యేలా వివరిస్తుంది. ప్రకటన గ్రంథంతో దగ్గరి సంబంధం ఉన్న బైబిల్ పుస్తకం దానియేలు గ్రంథం ప్రకారం, “జంతువులు లేక మృగములు” రాజ్యాలు, దేశాలు మరియు పాలక శక్తులను సూచిస్తాయి (**దానియేలు 7:17**).

ప్రకటనలోని ఈ మృగం దాని రాజకీయ మరియు మతపరమైన ప్రభావాలతో విభిన్నమైన దేశమై యున్నది : భూజనులందరూ తననే ఆరాధించాలని ఆజ్ఞాపించడానికి దీనికి బలం, అధికారం (సింహాసనం) ఉన్నాయి (**ప్రకటన 13:2, 3**)

ఈ మృగాన్ని మరొక పేరుతో కూడా పిలుస్తారు : క్రీస్తువిరోధి.

## 2 మృగం యొక్క ముద్ర మృగమునకున్న అధికారమును సూచించుచున్నది.

మరొక ప్రభావవంతమైన దేశాన్ని సూచిస్తూ ప్రకటన గ్రంథంలో చెప్పబడిన రెండవ మృగం, మొదటి మృగంతో కలిసి "కొద్దివారుగాని గొప్పవారుగాని, ధనికులుగాని దరిద్రులుగాని, స్వతంత్రులుగాని దాసులుగాని, అందరును తమ **కుడిచేతిమీదనైనను** తమ **నొసటియందైనను** ముద్ర వేయించుకొనునట్లును ... అది వారిని బలవంతము చేయుచున్నది" (**ప్రకటన 13:16, 17**). మోసం, ఆర్థిక ఆంక్షలు మరియు మరణం యొక్క ముప్పు (**12–17 వచనములు**) ద్వారా ఈ ముద్ర ప్రజలపై బలవంతము చేయబడుతుంది.

ఇక్కడ మరొక ముఖ్యమైన విషయం ఉంది : వీటన్నిటి వెనుక ఘటసర్పము – సాతానుడు ఉన్నాడు (**ప్రకటన 12:9, 13:4**).

## 3 మృగము యొక్క ముద్ర ఆరాధనపై కేంద్రీకృతమై యున్నది.

దేవుడు తన ఆజ్ఞలను చట్టాలను పాటించమని మనల్ని ఎలా పిలుస్తున్నాడో ఇప్పుడు చూద్దాం : "మీరు ఈ నా మాటలను మీ హృదయములోను మీ మనస్సులోను ఉంచుకొనవలెను"

(ద్వితీయోపదేశకాండము 11:18). దీనిని వివరించడానికి, ఆయన "వాటిని **మీ చేతులమీద** సూచనలుగా కట్టుకొనవలెను. అవి మీ **కన్నులనడుమ** బాసికములుగా ఉండవలెను" అని చెప్పెను. అనగా, మీ చేతుల ద్వారా క్రియారూపకముగా దేవుణ్ణి ఆరాధించండి, అనగా, మీరు చేసే క్రియల ద్వారా మరియు మీ ఆలోచనల ద్వారా అని అర్థం, అనగా, మీ ఆలోచన ద్వారా అని అర్థం.

ప్రకటన 13:16 తో ముడిపడియున్న సమరూపకాలను పోలికలను మీరు గమనిస్తున్నారా, వాటిని మీ మనస్సుతో చూస్తున్నారా? మృగం యొక్క ముద్ర ఎలా వర్ణించబడింది! అందువల్ల, ఈ ముద్ర శరీరం పైన లేదా లోపల ఉండే అక్షరార్థమైన భౌతిక గుర్తు కాదు, ఇది పచ్చబొట్టు లేదా కంప్యూటర్ చిప్ కాదు. ఇది ఒక వ్యక్తి సాతానును ఆరాధించాలన్న మృగం యొక్క ఆజ్ఞను అంగీకరించాడని తెలిపే గుర్తు, అది ఒకని నమ్మకాల ద్వారా (నొసలుకు గుర్తు) లేదా ఒకని చర్యల ద్వారా (చేతికి గుర్తు).

## 4 దేవుని ముద్ర కూడ ఆరాధనపై కేంద్రీకృతమై యున్నది.

దేవునికి కూడా ఒక ముద్ర ఉందని మీకు తెలుసా? దీనిని దేవుని ముద్ర అంటారు. అంతిమ పోరాటంలో, ఈ వర్తమానాన్ని విని జాగ్రత్తపడిన వారందరికీ దేవుని ముద్ర ఇవ్వబడుతుంది : "దేవునికి భయపడి ఆయనను మహిమపరచుడి ... ఆకాశమును, భూమిని, సముద్రమును జలధారలను కలుగజేసిన వానికే నమస్కారము (ఆరాధన) చేయుడి" (ప్రకటన 14:7).

ఈ మాటలు పది ఆజ్ఞల నుండి నేరుగా వస్తున్నవి, మరియు ఆరాధన మరియు సృష్టికార్యము రెండింటినీ ఉద్దేశించి మాట్లాడే ఏకైక ఆజ్ఞ నాల్గవ ఆజ్ఞ. (**నిర్గమకాండము 20:8–11**) ఇది దేవుని ముద్ర ఏడవ దినముగా, ప్రత్యేక ఆరాధన దినముగా గుర్తిస్తుంది : "నాకును వారికిని మధ్య విశ్రాంతిదినములను వారికి సూచనగా నేను నియమించితిని" (**యెహెజ్కేలు 20:12**) (**నిర్గమకాండము 31:17, యెషయా 56:1–8** కూడా చూడండి.)

ఆయనను సృష్టికర్తగా మరియు ఆరాధనకు యోగ్యుడుగా అంగీకరిస్తూ దేవుణ్ణి ప్రేమించువారు, "వారి నొసళ్లయందు దేవుని ముద్రను" పొందుకుంటారు (**ప్రకటన 9:4**) మరియు మృగం యొక్క మోసాల బారినుండి రక్షించబడతారు. (**మత్తయి 4:8–10** చూడండి.)

దేవుని ముద్ర ఆరాధన దినమైతే, మరి మృగం యొక్క ముద్ర ఏమిటని మీరనుకుంటున్నారు?

## 5 మృగము యొక్క ముద్రను వేయించుకొనుట మనునది ఒక ఎంపిక.

ప్రత్యేకించి ఈ అంతిమ పోరాటం నిమిత్తం ఇవ్వబడిన **ప్రకటన 14** లోని ఒక క్లిష్టమైన వర్తమానం, ఒక ఎంపికను మీకు అందిస్తుంది :

**“ఆ క్రూరమృగమునకు గాని దాని ప్రతిమకు గాని యెవడైనను నమస్కారముచేసి, తన నొసటియందేమి చేతి మీదనేమి ఆ ముద్ర వేయించుకొనినయెడల, ఏమియు కలపబడకుండ దేవుని ఉగ్రతపాత్రలో పోయబడిన దేవుని కోపమను మద్యమును వాడు త్రాగును”**
**(ప్రకటన 14:9, 10).**

వర్తమానం ఇలా చెప్పుచున్నది, “ఎవడైనను …” దీని అర్థం, ముద్రను వేయించుకోవడం ఒక ఎంపిక. మీరు సాతానును ఆరాధించడం ద్వారా మృగం యొక్క ముద్రను వేయించుకోవడానికి ఎంచుకుంటారా? లేదా దేవుని ఆజ్ఞల కొరకు నిలబడి సృష్టికర్తను ఆరాధిస్తారా?

ఒక మార్గం నాశనానికి దారితీస్తుంది, మరొకటి రక్షణకి నడిపిస్తుంది. ఏది ఎంపిక చేసుకోవాలో నిర్ణయం మీ చేతుల్లోనే ఉన్నది!




## ఇంకా మరింత తెలుసుకోవాలనుకుంటున్నారా?

"మృగము యొక్క ముద్ర" అనే మీ ఉచిత కాపీని డౌన్‌లోడ్ చేసుకోవడానికి మరియు దాని గురించి బైబిల్ సత్యాన్ని తెలుసుకోవడానికి **Beast20.AFTV.in** అనే వెబ్‌సైట్‌ను దర్శించండి.

---

AMAZING FACTS
India
www.AFTV.in
Post Box No 51
Banjara Hills, Hyderabad 500034
+91 916 916 4480 | Bookstore.AFTV.in